# సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెని ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్

## తిరుపతి

**నుండి,**
ది చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.
ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్,
ప్రధాన కార్యాలయము,
డోర్. నెం. 19-13-65/A,
శ్రీనివాసపురం, తిరుపతి.

**కు,**
శ్రీ ఎన్. లక్ష్మణ రాజు
మర్రిమాను ఇండ్లు గ్రామం
ఎన్.ఆర్. పేట పోస్టు
కార్వేటినగరం మండలం
చిత్తూరు జిల్లా
ఫోన్ నెం. 9676822728

లేఖ.నెం.సి.జి.యమ్/ఆర్.ఎ.సి. & ఐ.పి.సి/ ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ /జియం/ఆర్.ఎ.సి / ఎఫ్.నెం. 11 /డి.నెం. 26 / 24, తేది.10 -01-2024

ఆర్యా,

**విషయము :** 2024-2025 సంవత్సరమునకు ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ యొక్క ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలు – శ్రీ ఎన్. లక్ష్మణ రాజు, చిత్తూరు జిల్లా వారి సూచనలు మరియు అభ్యంతరముల గురించి.

**సూచిక :** శ్రీ ఎన్. లక్ష్మణ రాజు, చిత్తూరు వారి లేఖ తేది. 03-01-2024

*****

పై సూచికలో, ఆ॥సం॥ 2024-2025 నకు గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారి వద్ద ఎపిఎస్పిడిసిఎల్ ప్రతిపాదించిన ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలపై శ్రీ ఎన్. లక్ష్మణ రాజు, చిత్తూరు వారు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారికి పంపిన సూచనలు మరియు అభ్యంతరాలను పరిశీలించిన మీదట ఈ క్రింది విధముగా సమాధానములు డిస్కం పరిధిలో పొందుపరచడమైనది.

సర్,

1) ఢిల్లీలో, పంజాబ్ రాష్ట్రాలలో, కర్ణాటక లోన ఉచితంగా 200 యూనిట్లు కరెంటు ఇస్తున్నారు. వినియోగదారులు 200 యూనిట్ల ఉచిత కరెంటు పొందుతున్నారు. అయితే ఆంధ్రప్రదేశ్‌లో విపరీతంగా 30 యూనిట్ల నుండే స్లాబ్‌లు మారిపోయి చాలా ఎక్కువ చార్జీలు విధించియున్నారు. మీరు ఆయా రాష్ట్రాలలో పర్యటించి వారు ప్రజలకు ఆవిధమైన విద్యుత్ సరఫరా ఎలా చేయగల్గుతున్నారు. వారు పాటించే పద్ధతులు ఏమిటి? ఏలా వారికి సాధ్యం? అని పరిశీలన చేయగలరు. ఉచితం ఇవ్వకున్ననూ చార్జీలు పెంచకుండా, అవసరమైన కొత్త చార్జీలు వేయకుండా, వినియోగదారులపై భారం మోపకుండా మీరు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

జ) 200 యూనిట్లు ఉచిత కరెంటు అనునది ప్రభుత్వ పరిధిలోని అంశము. ఎఫ్‌పిపిసిఎ, ట్రూఅప్ తదితర చార్జీలు నిబంధనలను అనుసరించి గౌరవ కమీషన్ వారి ఉత్తర్వుల ప్రకారం విధించడం జరుగుచున్నది.

2) బహిరంగ విచారణలో 29-01-2024 తేదీన పుత్తూరు డి.ఇ. కార్యాలయమున నాకు 5 నిమిషాలు సమయం కేటాయించగలరని కోరుతున్నాను.

జ) ఇది గౌరవ కమీషన్ పరిధిలోని అంశము. గౌరవ కమీషన్ వారు ఆ॥సం॥ 2024-25నకు విద్యుచ్ఛక్తి ధరలపై బహిరంగ విచారణకు ముందుగా మీ అభ్యర్ధనను పరిశీలించి మీరు హాజరు కావలసిన తేది మరియు డివిజన్ ఆఫీస్ వివరములను ఎపిఇఆర్‌సి వెబ్‌సైట్ నందు పొందుపరుస్తారు.

**చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.**

**దీని నకలు క్రిందివారికి పంపడమైనది :**

**1.** దీ సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (APERC), **11-4-660, 4 వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాదు**

o/c

DESPATCHED
DATE 10/1